విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TEL TEL 12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA




హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ మంగళవారం 8 జులై 2025 పేజీలు : 7 వేల : 2.00

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్విప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
# మంత్రి దామోదర రాజనర్సింహ



తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 7, మనవార్త.ప్రభుత్వ ఆసుపత్రిలలో ఎక్విప్‌మెంట్ మెయింటనన్స్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఇందుకోసం ఏర్పాటు చేయాలని హెల్త్ సెక్రటరీకి సూచించారు. రాష్ట్రస్థాయిలో టీజీఎంఎస్ఐడీసీ హెడ్ ఆఫీసులో ఐదుగురు బయోమెడికల్ ఇంజనీర్లతో కూడిన సెంట్రల్ మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టీజీఎంఎస్ఐడీసీలో ఎక్విప్‌మెంట్ విభాగం జనరల్ మేనేజర్‌గా సీనియర్ బయోమెడికల్ ఇంజనీర్‌ను నియమించాలని సూచించారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సబ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని, అవసరాన్ని బట్టి ప్రతి సబ్ యూనిట్‌లో ఒకరిద్దరు బయోమెడికల్ ఇంజనీర్లను నియమించాలని ఆదేశించారు. ఎక్విప్‌మెంట్ మెయింటనన్స్ విషయంలో హాస్పిటల్‌లో పనిచేసే టెక్నీషియన్లకు, ఎలక్ట్రీషన్లకు బేసిక్ ట్రైనింగ్ ఇప్పించాలని సూచించారు. మిషన్ రిపేర్ వచ్చిన గంటలోపల హాస్పిటల్ సూపరింటెండెంట్ సబ్ యూనిట్‌కు, హెడ్ ఆఫీస్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సూపరింటెండెంట్ నుంచి సమాచారం వచ్చిన 6 గంటలలోపల బయోమెడికల్ ఇంజనీర్ ఆ హాస్పిటల్‌ను సందర్శించి, సమస్య ఏంటో గుర్తించాలన్నారు. మైనర్ రిపేర్లు ఉంటే హాస్పిటల్ స్థాయిలో ఒక్కరోజులోనే ఆ సమస్యను పరిష్కరించే విధంగా కొత్త సిస్టమ్ ఉండాలని మంత్రి ఆదేశించారు. మేజర్ రిపేర్లు ఉంటే మూడు రోజుల లోపల ఆ సమస్యను పరిష్కరించి, యంత్రాన్ని వర్కింగ్ కండీషన్‌లోకి తీసుకురావాలన్నారు.ఒకవేళ ఏవైనా స్పేర్ పార్ట్స్ అవసరమైతే, వెంటనే సంబంధిత ఎక్విప్‌మెంట్ సప్లయర్‌కు సమాచారం ఇచ్చి దాన్ని రిపేర్ చేయించాలన్నారు. ఎక్విప్‌మెంట్ పూర్తిగా ఉపయోగంలో ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత హాస్పిటల్ సూపరింటెండెంట్లదేనన్నారు.ప్రతి యంత్రం, ఫర్నీచర్ పేషెంట్లకు ఉపయోగపడేలా చూసుకోవాలని మంత్రి సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. హాస్పిటల్ స్థాయిని బట్టి,ఏ హాస్పిటల్‌లో ఏయే ఎక్విప్‌మెంట్ ఉండాలో ఒక స్టాండర్డ్ లిస్ట్ తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందుకోసం నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, డీఎంఈ నరేంద్ర కుమార్, వీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ సభ్యులుగా కమిటీని నియమించారు. ఈ కమిటీ నివేదిక ఆధారంగా అన్ని హాస్పిటల్స్‌లో ఎక్విప్‌మెంట్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.


# కొత్త రేషన్ కార్డులపై
## మంత్రి పొంగులేటి కీలక ప్రకటన



నాగర్‌కర్నూల్ జిల్లాలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పత్రాల పంపిణీ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఉపఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చిందని.. మిగిలిన చోట్ల ఒక్క కార్డు కూడా జారీ చేయలేదని తీవ్రంగా విమర్శించారు. అయితే.. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా, పేదలందరికీ సన్నబియ్యం అందిస్తోందని.. ఇది ప్రజల దీవెనలతోనే సాధ్యమైందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలు మర్చిపోవద్దని, రాబోయే ఏ ఎన్నికలు వచ్చినా తమ ప్రభుత్వానికే ప్రజల ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ స్వలాభం కోసం తెలంగాణ రైతుల హక్కులను కాలరాస్తూ.. పక్క రాష్ట్రంతో కుమ్మక్కైంది బీఆర్ఎస్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆరేనని విమర్శించారు. కేవలం కమిషన్ల కోసమే ప్రాణహిత ప్రాజెక్టును పక్కన పెట్టి, కాళేశ్వరం ప్రాజెక్టును తెరపైకి తీసుకువచ్చారని.. వారి వేసిన పునాదే ఈనాటి బనకచర్ల ప్రాజెక్ట సమస్యలకు కారణమని పేర్కొన్నారు.తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఉన్నంతవరకు ఒక్క చుక్క నీటి బొట్టును కూడా, తెలంగాణ రాష్ట్ర హక్కులను వదులుకునే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, నిజాయితీ ఉన్నాయని తల తాకట్టు పెట్టైనా పేదలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేశామని.. మరో మూడు విడతలు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నామని మంత్రి తెలిపారు. ఇళ్లు రాని వారు ఎవరూ నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## తిరుపతిలో కత్తితో సైకో వీరంగం:
ఒకరి మృతి.. చేతులు కట్టేసి పట్టుకెళ్లిన పోలీసులు




తిరుపతిలో దారుణం చోటుచేసుకుంది. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కపిల్ తీర్థం రోడ్డులో ఓ సైకో కత్తితో వీరంగం సృష్టిస్తు ముగ్గురి పై దాడి చేసాడు.వీరిలో ఒకరు మృతి చెందగా, ఇరువురికి గాయాలు అయ్యాయి. సైకోప్ దాడిలో గాయపడిన మృతుడు శేఖర్ (55) గా గుర్తించారు. కపిలతీర్థం పార్కింగ్ లో పనిచేసే సుబ్రహ్మణ్యం, అదే ప్రాంతంలో ఉంటున్న కల్పన కు గాయాలు కాగా రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతర్నున్నారు. దాదాపు గంటసేపు స్థానికులు, పోలీసులు, మున్సిపాలిటీ సిబ్బంది కష్టపడి నిందితుని వలవేసి పట్టుకున్నారు. అయితే సైకో తమిళనాడుకు చెందినవాడుగా గుర్తించి, బంధించారు.

# ప్రపంచమే గర్వపడేలా క్రీడల్లో
## కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్‌కు మంచి పేరు తేవాలి



కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్‌కు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మంత్రి వాకటి శ్రీహరి కరీంనగర్‌లో పలు అభివృద్ధి పనుల ప్రారంభించారు. మొదట కరీంనగర్ లోని పాత ఆర్ట్స్ కాలేజీ వద్ద 36 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ ) అదనపు తరగతి గదుల నూతన భవనాన్నిమంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం డా.బి ఆర్ అంబేద్కర్ స్టేడియాన్ని సందర్శించారు. ఇండోర్ స్టేడియం ,గ్రౌండ్ , వాకింగ్ ట్రాక్ లను పరిశీలించారు.అత్యుత్తమంగాతీర్చిదిద్దాలని, విద్యార్థులను ఒలింపిక్స్‌లో ప్రతిభ చూపేలా తగిన శిక్షణ ఇవ్వాలని మంత్రి శ్రీహరి ఆదేశించారు. అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి పై మంత్రి వాకిటి శ్రీహరికి వివరించి మంత్రి పొన్నం వినతి పత్రం సమర్పించారు. ట్రాక్ వద్ద వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంత్రులు మొక్కలు నాటారు. తర్వాత కరీంనగర్ లోని రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ లో 26 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించారు. విద్యార్థులు నిర్వహించిన స్విమ్మింగ్ ను పరిశీలించారు. అనంతరం జిమ్నాస్టిక్ కోర్టును సందర్శించారు. జిమ్నాస్టిక్ విద్యార్థుల ప్రతిభకు కితాబు ఇచ్చి వారిని అభినందించారు.అనంతరం రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ లో సింథటిక్ ట్రాక్ వద్ద10 లక్షల రూపాయలతో లైటింగ్ ఏర్పాటు చేయడానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి వాకటి శ్రీహరి మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడి పాఠశాల అద్భుతంగా ఉందని, విద్యార్థుల క్రీడల్లో చక్కని ప్రావీణ్యం కనబర్చడం మరిచిపోలేనని పేర్కొన్నారు. ఈ స్కూల్ తెలంగాణలోనే రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు. గట్టిగా శ్రమపడి స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు తెలంగాణ కి మంచి పేరు తీసుకురావాలి,కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ ను ఇంటర్మీడియట్ వరకు పెంచాలని మంత్రి వాకిటి శ్రీహరి గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, శాట్ చైర్మన్ శివసేన రెడ్డి, శాట్ ఎండీ బాల సోనీ దేవి, కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కొమటి రెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ గౌడ్, సీపీ గౌస్ ఆలం, శాతవాహన వీసీ ఉమేశ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కే మహేశ్వర్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, మత్స్య శాఖ అధికారి భారతి, డీఎఫఓ బాలమణి, వివిధ శాఖల అధికారులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## చేగుంట ఉజ్జయిని మహాకాళి ఆలయ కమిటీ
# ఏకగ్రీవ ఎన్నిక



**చేగుంట జులై 7 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చేగుంట మండల కేంద్రం లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి నూతన ఆలయ కమిటీ చేగుంట అన్ని కుల సంఘాల గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఉ సికే శ్రీనివాస్,ముఖ్య సలహాదారులుగా మాసుల శ్రీనివాస్, మంచికట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కరణం గణేష్ రవికుమార్,సింధూరి ఉదయభాస్కర్, అయిత పరంజ్యోతి ప్రధాన కార్యదర్శిగా చిట్టబోయిన వెంకటేశం, కార్యదర్శులుగా సంద్రగు స్వామి, దుంపల రాజు కోశాధికారులుగా గడ్డమీద బాలేష్, సంద్రగు సతీష్ కార్యవర్గ సభ్యులుగా పులబోయిన రఘుపతి, గొల్ల సత్యనారాయణ, సంద్రగు రవి, సంద్రగు శ్రీనివాస్, మురాడి లక్ష్మణ్,చిట్టబోయిన రఘుపతి, దుర్గం పవన్,చింతల సిద్దిరాములు, సంద్రగు చిన్న నర్సింలు,తలారి లింగం, చింతల భూపాల్,పులబోయిన రవి,శివకుమార్, కూన సంతోష్, సోమ సురేష్, మురాడి స్వామి,కటికే శ్రీనివాస్,కూన సంతోష్,అన్నం రవి,మేర శ్రీనివాస్, మ్యాకల స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు...

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజుల నుండి పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రానున్న రెండు రోజులు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## కోదండరాం ను కలిసిన శ్రీనివాసరావు దేశ్ ముఖ్



**శంకరపట్నం:జూలై 07(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
తెలంగాణ ఉద్యమ సమయంలో జేఏసీ చైర్మన్ గా వ్యవహరించిన ప్రస్తుత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను శంకరపట్నం జేఏసీ చైర్మన్ శ్రీనివాస్ రావు దేశ్ ముఖ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జన సమితి ప్లీనరీ సమావేశానికి హాజరవుతుండగా మార్గమధ్యలో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు శ్రీనివాసరావు దేశ్ ముఖ్ తెలిపారు.

## జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి





**–జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను మహెూద్యమంగా చేయాలి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్...**
**–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా...**
**జూలై 7 (మన వార్త ప్రతినిధి)**
సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి జగన్ అధ్యక్షతన సిఐటియు ఆఫీసులో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించినటువంటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ అతి తక్కువ సీట్లతో మూడోసారి అధికారులకు వచ్చిన మోడీ ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను కాలరాస్తూ భారతదేశాన్ని అంబానీలకు అప్పజెప్పే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల హక్కులకు ప్రమాదంగా ఉన్నటువంటి ఈ యొక్క లేబర్ కోడ్లను తీసుకువచ్చి తిరిగి 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత వేలాది పరిశ్రమలు మూతబడి లక్షలాది కార్మికులు నడిరోడ్డున పడ్డారని, సంఘం పెట్టుకునే హక్కు ,సమ్మె చేసే హక్కు లేకుండా రానున్న కాలంలో కార్మికులను ఉక్కుపాదంతో మోపే చట్టాలను తీసుకొచ్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టే కార్యక్రమం మోడీ చేస్తున్నాడని అమరుల త్యాగంతో ఏర్పడినటువంటి సిఐటియు పోరాట ఫలితంగా అనేక హక్కులు సాధించుకున్నామని ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు యావత్ కార్మిక వర్గం మోదీ ప్రభుత్వం ఆలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక కార్మిక కర్షక రైతన్న విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా నాయకులు వీర్ల రమేష్ ,సిఐటియు నాయకులు చింతాల శ్రీనివాసరావు సిఐటియు మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మూడు కాంతారావు జి ఎం పి ఎస్ నాయకులు కాట్రాల తిరుపతి రావు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గండమల భాస్కర రావు , గ్రామపంచాయతీ కార్మికులు దుర్గా శివ, ఈర్ల సత్యం, తూర్పాక వీరయ్య, సిరిగిరి భాస్కర్, జంపుల వెంకటేశ్వర్లు ,సీతారాములు, రాధా లింగం శ్రీనివాసరావు, నరసింహారావు ,బాలు , జై రామ్, శంకర్, భద్రరావు, అనిల్, హనుమంతు, గోసుల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి...




**–సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య...**
**శంకరపట్నం:జూలై07(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య అన్నారు.శంకరపట్నం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల తొమ్మిదో తేదీన జరగబోయే సమ్మెను దేశవ్యాప్త పిలుపుమేరకు అన్ని కార్మిక సంఘాలు ఏఐటీయూసీ,సీఐటియు,ఐఎన్టీసి,వ్యవసాయ కార్మిక సంఘాలు,రైతు కార్మిక సంఘాలు భవనిర్మాణ కార్మికులు,ఆటో యూనియన్ కార్మికులు,హమాలి కార్మికులు, కూలీలు ప్రజలు తొమ్మిదో తారీఖు బుధవారం రోజున జరగబోయే శంకరపట్నం మండలంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్మిక వర్గంలో నరేంద్ర మోడీ 44 చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికులకు తీరని నష్టం కలిగించారని సమ్మయ్య అన్నారు.కార్మికుల హక్కులు వర్తించని అనేక అసంఘటిత, సంగటిత రంగ కార్మికులు మోడీ ప్రభుత్వంపై ఉద్యమం చేయడానికి సిద్ధమయ్యారు. దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో శంకరపట్నం మండలం నుంచి అన్ని కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కన్నం సదానందం,వజ్ర సాయిలు,గోదారి లక్ష్మణ్,మహిళా సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

## బైక్ పై నుంచి కింద పడి వ్యక్తి మృతి



**పెబ్బేరు.జూలై07 (మన వార్త ప్రతినిధి)**
ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి కింద పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన పెబ్బేరు మండల పరిధిలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఎస్ఐ యుగేందర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెబ్బేరు పట్టణానికి చెందిన అబ్దుల్ ఖాదీర్ (31) రంగాపురం గ్రామంలో ఏబీడీ కంపెనీ నందు ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. పీర్ల పండుగ కోసం చెలిమిళ్ళ గ్రామానికి తన మిత్రునితో వెళుతున్నానని ఆదివారం రాత్రి సమయంలో తన మిత్రుడితో బైక్ పై వెళ్ళాడని, ఆ క్రమంలోనే సోమవారం తెల్లవారుజామున 3.30 సమయంలో శ్రీరంగాపురం గ్రామం నుంచి పెబ్బేరు పట్టణానికి వస్తుండగా మార్గమధ్యలో కంచిరావుపల్లి గ్రామం మలుపు వద్ద క్రింద పడగా దీంతో కిందపడిన అబ్దుల్ ఖాదీర్ కు తీవ్ర గాయాలయ్యాయి.ఇది గమనించిన కంచిరావుపల్లి గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. గ్రామస్తులు గమనించి లేపే ప్రయత్నం చేయగా తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోలీసులు వనపర్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అబ్దుల్ ఖాదీర్ కుటుంబీకులకు సమాచారం అందించారు. అబ్దుల్ ఖాదీర్ భార్య సమదానీ బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని (ప్రభుత్వ కార్యదర్శి) సీఎండీ శ్రీదేవికి వినతిపత్రం అందజేత....



**–మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్....**
**కుత్బుల్లాపూర్, జులై 7, (మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని కొంపల్లి మున్సిపాలిటీ లో పలు కాలనీలో అభివృద్ధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీలకు కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ ,కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన కూన శ్రీశైలం గౌడ్ ,కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ తో కలిసి అభివృద్ధి పనులకు 12 కోట్ల రూపాయల ప్రతిపాదనలకు( ప్రభుత్వ కార్యదర్శి) సి ఎం డి శ్రీదేవికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి సానుకూలంగా సిఎండి శ్రీదేవి స్పందిస్తూ త్వరలోనే ఈ నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలలో, మరియు నిజాంపేట్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా పనిచేస్తున్నారని వీరిని కట్టడి చేయాలని కూన శ్రీశైలం గౌడ్ కోరడం జరిగింది. ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకుంటానని సిఎండి శ్రీదేవి హామీ ఇవ్వడం జరిగింది

## నిజాంపేటలోని జంగారి కుంట స్థలాన్ని పూర్తిస్థాయి పార్కుగా నోటిపై చేయాలి బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్



**నిజాంపేట్, జులై 7, (అన్న వార్త ప్రతినిధి రాజు)**
బాచుపల్లి మండలం నిజాంపేటలోని సర్వేనెంబర్ 17, 19,20లో గల జంగారి కుంట ప్రభుత్వ స్థలం కబ్జాలకు గురికాకుండా కాపాడాలని, గతంలో స్థానిక హ్యాట్రిక్ ఎమ్మెల్యే వివేకానంద ఎన్నికల సమయంలో కాలనీ ప్రజలకి హామీ ఇచ్చిన విధంగా, ప్రజా అవసరాల రీత్యా ఆ స్థలాన్ని పూర్తిస్థాయిలో జంగరి కుంట పార్కుగా నోటిఫికేషన్ చేయాలని నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు మరియు స్థానిక బిజెపి నాయకులతో కలిసి బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత టీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో సందర్భంగా జంగారి కుంట స్థలాన్ని పార్క్ చేస్తానని హామీ ఇచ్చి, ఇప్పటివరకు నెరవేర్చకుండా కాలనీ ప్రజలను మభ్యపెడుతున్నారని కాలనీ ప్రజలు మూకుమ్మడిగా బిఆర్ఎస్ కి ఓట్లు వేస్తె ఎమ్మెల్యే గా గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడం లేదని ఇదే పార్కు గురించి 2022లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కూడా అప్పటి ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించడం జరిగిందని కొంతమంది తప్పుడు పత్రాలతో జంగారికుంట స్థలాన్ని కబ్జా చేయాలనీ చూస్తునరాని,వారిపై చర్యలు తీసుకోవడం లేదని. పాత నక్ష ప్రకారం ఎమ్మెల్యే హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వ స్థలాన్ని కాపాడి జంగారి కుంట పార్క్ వేసి హద్దులు ఏర్పాటు చేస్తే స్థానిక ప్రజలు వారి సొంత డబ్బులను వెచ్చించి పార్కుగా అభివృద్ధి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని వెంటనే ఫీల్డ్ విజిట్ చేసి సర్వే చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి నాగరాజు , పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, ప్రధాన కార్యదర్శి సచిన్, బీజేవైఎం అధ్యక్షులు రాజేష్, కాలనీవాసులు ప్రభాకర్ ,శరత్, చరణ్, మహేష్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా వేల్పుల భాస్కర్ కు పౌర సన్మానం



**–ఒక్కరోజులో వచ్చేవి కాదు సన్మానాలు సత్కారాలు...**
**–ప్రజాకవి జయరాజు...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా 7 జూలై(మనవార్త ప్రతినిధి )**
కొత్తగూడెం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కొత్తగూడెం క్లబ్ నందు పౌర సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,విశిష్ట అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యారు, కొత్తగూడెం సుజాతనగర్ మరియు జిల్లాలో పూలే అంబేద్కర్ భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ సమాజ సేవలందిస్తున్న సుజాతనగర్ వాసి వేల్పుల భాస్కర్ ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ,కవి జయరాజు పూలదండ శాలువాతో సత్కరించి ఉత్తమ అంబేద్కర్ వాదిగా జ్ఞాపికను అందజేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయసులో ఎన్నో సంవత్సరాలుగా సమాజ సేవలో కొనసాగటం అభినందనీయమని అన్నారు, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ గా కొనసాగుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ సేవా గుణం కలిగిన వేల్పుల భాస్కర్ కు ఈ సన్మానం సరి అయినదని పేర్కొన్నారు ,ప్రజా కవి జయరాజు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో సన్మానం ఎవరికైనా ఒక్క రోజులో వచ్చేది కాదని, దానికి అచంచలమైన కృషి కావాలని ,పూలే అంబేద్కర్ భావజాలాన్ని వ్యాప్తి చేయటం గొప్ప విషయమని, ఆ భావజాలం నేటి సమాజానికి ఎంతో అవసరమని ఆ విధానమే సమాజంలో మన గౌరవాన్ని కాపాడుతుందని అన్నారు ,వేల్పుల భాస్కర్ స్పందిస్తూ ఈ సన్మానం తన జీవితంలో మర్చిపోని అంశమని, సమాజ బాధ్యత మరింత పెంచిందని, పూలే అంబేద్కర్ త్యాగాల వలన మనం హక్కులు అనుభవిస్తున్నామని, అంబేద్కర్ సూచించిన పే బ్యాక్ టు సొసైటీ విధానాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు ,తనను ఎంపిక చేసిన నిర్వాహలకి కృతజ్ఞతలు తెలిపారు ,మహనీయుల ఆలోచన విధానంలో కొనసాగుతూ పే బ్యాక్ టు సొసైటీ విధానాన్ని అనుసరిస్తూ ముందుకు సాగుతున్న వేల్పులను కార్యక్రమానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీలు నాయకులు, మేధావులు ,విద్యావంతులు, ప్రజా సంఘాల బాధ్యులు ,మీడియా పెద్దలు ప్రశంసించారు ,ఈ సన్మాన కార్యక్రమం అశేష జనవాహిని నడుమ సాగింది

## జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి...




**– సీఐటీయూ, ఏఐటీయూసీ, ఏఐసిటియు వామపక్ష కార్మిక సంఘాల పిలుపు...**
**–తెలంగాణ ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ తీసుకువచ్చిన జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలి...**
**నిజాంపేట్,జులై 7,(మన వార్త ప్రతినిధి రాజు)**
జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వామపక్ష కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, సీఐటీయూ, ఎఐసిటియు ఆధ్వర్యంలో నిజాంపేట కార్పొరేషన్ ప్రగతి నగర్ సుందరయ్య భవన్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాయకులు పాలబిందెల.శ్రీనివాస్ ,సిఐటియు జిల్లా నాయకులు జీ. వెంకటరాజ్యం ఏఐసిటియు మండల నాయకులు పీ.దస్తగిరి మాట్లాడుతూ కార్మిక వర్గం సమస్యల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినద న్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థల ప్రవేటికరణను వెంటనే ఆపాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికులకు అన్యాయం చేస్తున్నారు అని అన్నారు. కార్పొరేట్ సంస్థల లాభాల కోసం 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వ తీసుకు వచ్చిన జీవో నెంబర్ 282, కార్మికుల శ్రమ దోపిడీకి గురి చేస్తున్న దన్నారు.జిఓ నెం. 282 ను వెంటనే రద్దు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అనంతరం జిఓ నెం. 282 కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ నాయకులు పీ. పెంటయ్య, బాలవేంకటేశ్వర్ రావు, నాగభూషణం, రాదా కృష్ణ, రవి కుమార్, ఏఐటీయూసీ నాయకులు బోయ.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన సమితి జిల్లా అధ్యక్షునిగా అరికిల్ల భానుచందర్ నియామకం...



**కరీంనగర్, జులై 7(మనవార్త)**
తెలంగాణ జనసమితి యూత్ విభాగం జిల్లా అధ్యక్షులుగా జమ్మికుంట పట్టణానికి చెందిన అరికిల్ల భానుచందర్ ని నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధర్మార్జున్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు తెలిపారు.మొలంగూర్ గ్రామంలో జరిగిన జన సమితి జిల్లా ప్లీనరిలో జిల్లా కమిటీతో పాటు జిల్లా యువజన విభాగాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా భానుచందర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రో. కోదండరాం సారధ్యం లో రాష్ట్రంలో, జిల్లాలో నిరుద్యోగ, యువత సమస్యలపై కొట్లాడటానికి ముందుంటానని, జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.నా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు,మహిళా జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి,జిల్లా అధ్యక్షులు మోరే గణేష్, ,జిల్లా ఉపాధ్యక్షులు కర్రే సతీష్ యాదవ్ లకి కృతజ్ఞతలు తెలిపారు.

## టీబీ నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో చర్యలు చేపట్టాలి




**-టీబీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి..**
**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**
**హనుమకొండ జులై07(మనవార్త ప్రతినిధి):**క్షయ టీబీ వ్యాధి నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో కలెక్టర్లు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,రెడ్ క్రాస్ సొసైటీ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ,వరంగల్ జిల్లాలలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల తీరుతెన్నులపై రెండు జిల్లాల కలెక్టర్లు,వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్మూలనకు ఇరు జిల్లాల కలెక్టర్లు,రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయంతో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.దేశంలో టీబీ వ్యాధి నిర్మూలననే లక్ష్యంగా ప్రధాని టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం తీసుకువచ్చారని అన్నారు.టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు.ప్రజల్లో టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలన్నారు.టీబీ నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు.టీబీ నిర్మూలన కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సొసైటీ భాగస్వామ్యం కావాలన్నారు.వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను దాతల ద్వారా అందించాలన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో దాదాపుగా 9లక్షల జనాభా ఉన్నారని తెలిపారు.ఇందులో 1.98 లక్షల మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని,వీరందరిని స్క్రీనింగ్,ఎక్స్ రే చేసి లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటివరకు 6923మంది కి స్క్రీనింగ్ పరీక్షలు చేయగా,ఇందులో 1389 మందికి ఎక్స్ రే పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఎక్స్ రే పరీక్షలలో ప్రభుత్వ వైద్యశాలలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులనూ భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి తో పాటు పీఎంఎస్ఎస్వై,పరకాలలో ఏరియా ఆసుపత్రి, హనుమకొండలో టీబీ ఆసుపత్రి ఉన్నాయన్నారు. హనుమకొండలోని టీబీ ఆసుపత్రి, పరకాలలోని ఏరియా ఆసుపత్రిలో టీబీ నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.జిల్లాలో 720మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు.టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో జూన్ 2వ తేదీ నుండి టీబీ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 204979 మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని,అందులో 5389మందిని ఇప్పటివరకు పరీక్షలను నిర్వహించడం జరిగిందని,ఇందులో 176 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 594మంది క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాకు రూ. 60వేలు,వరంగల్ జిల్లాకు రూ. 40వేలను టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్లను అందించేందుకు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, అదేవిధంగా డాక్టర్ వాసవి రాకేష్ రెడ్డి దంపతులు హనుమకొండ జిల్లాకు రూ. 50 వేలను,డాక్టర్ వంగ హేమంత్ రెడ్డి రూ. 20వేలను రాష్ట్ర గవర్నర్ సమక్షంలో కలెక్టర్లకు అందజేశారు.ముందుగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విచ్చేయగా హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్,డాక్టర్ సత్య శారద పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,అడిషనల్ కలెక్టర్లు వెంకట్ రెడ్డి,సంధ్యారాణి, హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్,సత్యపాల్ రెడ్డి, డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు,రెడ్ క్రాస్ సొసైటీ నుండి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి,రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి.శ్రీనివాస్ రావు,బిల్లా రమణారెడ్డి, ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ హిమబిందు,డాక్టర్ సునీత, డాక్టర్ ఆచార్య,ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం పండగ



**మన వార్త శ్రీరంగాపురం ప్రతినిధి జులై 7 :** శ్రీరంగాపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మతసామరస్యానికి ప్రతీక అయిన మొహర్రం పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది.పీరీల సావిడి నుంచి పీరీలను ఎత్తుకొని ఊరేగింపుగా హిందువులు ముస్లింలు ఐక్యతగా ఉండి ఒకరికొకరు అభినందనలు తెలుపుకుంటూ సంబరంగా నిర్వహించుకోవడం జరిగింది.వారం రోజులపాటు జరిగిన మొహర్రం ఉత్సవాలను కోలాటాలు,బొడ్డెమ్మలతో,ఆటపాటలతో జరుపుకోవడం మతసామరస్యానికి ప్రతీక పలువురు తెలపడం జరిగింది.

## వెంకటపూర్ లో ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరణ



**జహీరాబాద్, జులై 7 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం వెంకటాపూర్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆత్మగౌరవ జెండా ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ కోహీర్ మండల అధ్యక్షులు రవికుమార్ మాదిగ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా మాజీ సర్పంచ్ లు గ్రామ పెద్దలు, రాజశేఖర్, మల్లికార్జున్, అంజయ్య లు పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని జరిపారు. భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యాధికారం దిశగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,అగ్రకుల పేదలందరూ కలిసి సమన్యాయం కొరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వం మరియు రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో తరచూ రోడ్డు ప్రమాదాలతో అమాయకుల ప్రాణాలు బలి



**కీసర జూలై 07 (మన వార్త ప్రతినిధి)**
మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ లోని సత్యనారాయణ కాలనీ వద్ద రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు మృతుడు నారపల్లి వాసి..ఈ రోడ్డు మొత్తం పూర్తి అయ్యేసరికి ఇంకా ఎంతమంది ప్రాణాలు బలిగొంటారో ఈ ప్రభుత్వం మరియు కాంట్రాక్టర్లు..ఇప్పటికే సంవత్సరం గడిచింది బహుశా ఇప్పటివరకు 5 మంది దాకా ప్రాణాలు విడిచారు.. రోడ్డు తవ్వుతున్నారు.. కంకర వేసి వదిలేస్తున్నారు.. పెద్ద వాహనాలు ఆ కంకర పై నుండి వెళ్ళేసరికి అవి ద్విచక్ర వాహనాలకు తగిలి కిందపడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు...ఈ రోడ్డు పెద్దగా చేసుడేమో గాని, వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు.. ఆ డస్ట్ శరీరంలోకి పోయి ఆస్పత్రుల పాలు అవుతున్నారు.. ఆ కంకర వల్ల వాహనాలు పాడైపోతున్నాయి... ఆ డస్ట్ వల్ల వ్యాపారాలు మొత్తం దెబ్బతిన్నాయి.. కనీసం ఒక దగ్గర కంప్లీట్ చేసి ఇంకొక దగ్గర మొదలు పెట్టకుండా ఇటు నాగారం నుండి అటువైపు యన్నంపేట్ దాకా త్రవ్వి కంకర వేసి వదిలిపెట్టారు..దీనిపైన ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి. లేదంటే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గ్రామస్తులు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..



**గంభీరావుపేట జూలై 7 మన వార్త ప్రతినిధి..**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన కటకం మృత్యుంజయం మాజీ శాసనసభ్యులు, మరియు రాష్ట్ర బీసీ అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు, వివిధ పార్టీల మండల అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ హక్కులు ఒకరు పెట్టే బిక్ష కాదు. పోరాడి సాధించుకోవాలి" అది బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ మాటకు ఒక రూపం విద్యా, ఉద్యోగాల్లో మాదిగలకు జరుగుతున్న అన్యాయం మీద రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం రగులుకుంది. దళితుల్లో మాదిగలకు దక్కాల్సిన న్యాయమైన వాటా దక్కడం లేదనే విషయాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లాడు, వర్గీకరణ చేయకుంటే రాష్ట్రం అల్లకల్లోలం అవుతుందనే హెచ్చరికను జారీచేసింది మందర్భష్ణ మాదిగ నేతృత్వంలోని 'దండోదా' ఉద్యమం,ఈ ఉద్యమం కేవలం అట్లా 1998లో ఒకసారి, 2004లో మరోసారి వర్గీకరణ బిల్లు ఆమోదించింది. ఉద్యమనాయకుడైన మంద కృష్ణ చాలా సంయమనంతో పోరాటం నడిపాడు. దీంతో దండోరా ఉద్యమం క్రమక్రమంగా మహాశక్తిగా ఎదిగింది. సబ్బండ వర్గాల న్యాయమైన డిమాండ్ల కోసం ఉద్యమించి వారి హక్కులు సాధించింది.మందకృష్ణ మాదిగను భారతదేశంలోనే అత్యున్నతమైనటువంటి పద్మశ్రీ" పురస్కారం వరించింది. సామాజిక ఉద్యమాల చరిత్రలో తనే ఒక అధ్యాయంగా నిలిచిన మన కాలపు ధృవతార ఆయన. ఈ అరువదుల మహాముని బిడుగులకు రాజ్యాధికారం విక్యే దిశగా తన కార్యావరణను సిద్ధం చేసుకోవాలని బహుజన సమాజం కోరుకుంటున్నది. ముఖ్యంగా మాల, మాదిగలు జక్యంగా రాజ్యాధికారంలో వారికి వక్కాల్సిన వాటా కోసం ఉద్యమించడానికి మందకృష్ణ ఎంతో కృషి చేశాడని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కటకం ముత్యం పంతులు, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర బీసీ అధికార ప్రతినిధి హర్ష హనుమాన్లు, వివిధ పార్టీల మండల అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భాను, ఎర్రోళ్ల శంకర్, భూమయ్య, తిరుపతి, నరేష్, సందీప్, చంద్రమౌళి, వివిధ కులస్తుల అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దేవన్నపేటలో ఘనంగా జరిగిన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ వేడుకలు



**హసన్ పర్తి జులై 07(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీ, ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని, ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు. గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సందెల జగన్ చేతుల మీదుగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఆవిష్కరణ అనంతరం సందెల జగన్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో తలపెట్టిన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అణగారిన కులాల ప్రజలకు ఆత్మ గౌరవ ప్రతీకగా నిజమైన పండుగ రోజు అని అన్నారు. అలాగే హసన్ పర్తి మండల మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు సందెల రాజు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ సాధించు కొనుటకై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని మాదిగలంతా ఏకమై కలిసికట్టుగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి మండల అధ్యక్షుడు సందెల యాదగిరి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నందిపాక మొగిలి ఎమ్మార్పీ మండల అధ్యక్షుడు నందిపాక అరవింద్ ఏమ్మర్పిఎస్ ప్రధాన కార్యదర్శి సింగారపు రాజేష్, కోశాధికారికందుకూరి ప్రవీణ్ , సందెల పౌల్, నందిపాక రాజు, రవీందర్, సురేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 240 విద్యార్థులకు గాను నలుగురే ఉపాధ్యాయులు..



**గంభీరావుపేట. జులై 7 మన వార్త ప్రతినిధి.**
గురువు లేక. సక్రమంగా సాగని విద్యబోధన..విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళనరాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిగా నిర్మించబడిన, కేజీ టు పీజీ ఆవరణలో గల ప్రాథమిక పాఠశాలలో 240 విద్యార్థులుండగా నలుగురే ఉపాధ్యాయులు ఉండడంవల్ల పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తామని ప్రభుత్వ పాఠశాలలో బడిబాటలో కార్యక్రమంలో భాగంగా మా స్కూల్లో చేర్పించండి, అని ప్రచారం చేశారు, దానిలో భాగంగా ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరారు, కానీ వారికి నాణ్యమైన విద్య అందక ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పేరుకే కేజీ టు పీజీ, ఆవరణలో ఆవరణలో ఉపాధ్యాయులు లేక నాణ్యమైన విద్య అంధక, పిల్లలు నానా అవస్థలు పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు,జిల్లాలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉన్నా.. ఉపాధ్యాయులు లేక బోధన సక్రమంగా సాగడం లేదు. ప్రధానంగా ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు.విద్యార్థులు ఉన్నారు.. ఉపాధ్యాయులే లేరు!గంభీరావుపేట మండలంలోని, ప్రాథమికపాఠశాలలో విద్యార్థులు ఉన్నా.. ఉపాధ్యాయులు లేనిదృశ్యం, సక్రమంగా సాగని విద్యబోధన విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన పడుతున్నారు అసలు ఉపాధ్యాయులే లేకపోతే తమ పిల్లల చదువులు ఎలా సాగుతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు, ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు ఆటలకే పరిమితమవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

## ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు




**-మొక్కలు నాటిన జిల్లా న్యాయస్థాన కార్యదర్శి మాధవి లత..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు వారి సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవిలత భువనగిరిలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి కళాశాల విద్యార్థులకు ఫోక్సో చట్టాలు , న్యాయ సేవ అధికార సంస్థ చట్టంలోని న్యాయ సహాయము , కావాల్సిన అర్హతలు , టోల్ ఫ్రీ నెంబర్ 15100 మరియు మాదకద్రవ్య నిషేధ చట్టము దాని వలన కలిగే దుష్ఫలితాలు , సైబర్ నేరాలు శిక్షలు , పర్యావరణ పరిరక్షణ చట్టం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామానంద్ , ఇన్స్ట్రక్టర్స్ , న్యాయ సహాయ న్యాయవాది ఎన్.రాజశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో మొక్కను నాటి విద్యార్థులు ప్రకృతిని కాపాడాలి కాలుష్యాన్ని నివారించాలని నినదించారు.

## చట్ట విరుద్ధంగా అబార్షన్ చేసిన డాక్టర్లను బ్లాక్ లిస్టులోపెట్టాలి



**-బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జులై / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గాయత్రి హాస్పిటల్ లో ఆదివారం రాత్రి ఇద్దరు వివాహిత మహిళలకు అబార్షన్ చేసిన డాక్టర్లు శివకుమార్ , ఇతర డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి , జిల్లాలో ఎక్కడా వైద్యసేవలు అందించకుండా ఉండేటట్లు వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ , జులై ఒకటిన "డాక్టర్స్ డే" సందర్భంగా ప్రభుత్వ/ప్రైవేటు డాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి , లింగ నిర్ధారణ పరీక్షలు , అక్రమ అబార్షన్ లు చేయరాదని ఆదేశాలు జారీ చేశారని , జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తూ పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో డాక్టర్లు అక్రమంగా యదేచ్ఛగా అబార్షన్ లు, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జిల్లాలోని పలు ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ , పుట్టబోయే బిడ్డ అమ్మాయా..అబ్బాయా అని తల్లిదండ్రులకు ముందే చెబుతున్నారని ఆయన అన్నారు. మన దేశంలో 1971 సంవత్సరం లోనే "గర్భస్రావం చట్టం", 1994 లో "లింగ నిర్ధారణ నిషేధ చట్టాలు" అమల్లోకి వచ్చాయని ఆయన అన్నారు. జిల్లా వైద్యాధికారుల నిర్లక్ష్యం కారణంగానే లింగ నిర్ధారణ పరీక్షలు , గర్భస్రావంలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ , జిల్లా వైద్యాధికారులు చొరవ తీసుకుని చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు , అక్రమంగా అబార్షన్ లు చేస్తున్న వారిపై ఉక్కు పాదం మోపాలని ఆయన డిమాండ్ చేశారు.

## రెండవ రోజు కొనసాగుతున్న 700 సర్వే నెంబర్ భూ పోరాటం



**-హాజరైన మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జులై / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

6వ తేదీన భువనగిరి పట్టణంలో ప్రారంభమైన 700 సర్వే నెంబర్ లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ హాజరై మాట్లాడుతూ 2005 లో పేదలకు పట్టాలు ఇచ్చి 20 సంవత్సరాలు అయినప్పటికీ ఇంటి స్థలాలు ఇవ్వకపోవడంతో ఈ గుడిసెల పోరాటం రెండవ రోజు కొనసాగుతున్నదన్నారు. ఈ గుడిసెల పోరాటం ఉధృతం చేసి ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు చూపించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి నాగమణి , బర్లవెంకటేశం , వల్దాస్ అంజయ్య , రియాజ్ సోహెల్ సాజిత్ కొత్త లక్ష్మన్న , ఈర్ల రాహుల , దొడ్డి శంకర్ అరుణ , భాగ్యమ్మ , మంజుల , కొత్త లలిత సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అధికారాన్ని కాపాడుకోవడానికి ఆంధ్రకు వత్తాసు పలుకుతున్న బిజెపి ప్రభుత్వం




**-ఎమ్మెల్సీ కోదండరాం...**

**శంకరపట్నం:జూలై07(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

గోదావరి నది మిగులు జలాలు వరద జలాల పేరుతో తెలంగాణ నికర జలాలను కొల్లగొట్టడం కొరకే ఆంధ్రప్రదేశ్ బనక చర్ల ప్రాజెక్టును రూపొందిస్తే తన స్వార్ధ అవకాశవాద రాజకీయాల కొరకు నాడు కేసిఆర్ అనుసరించిన తీరు ఈరోజు తెలంగాణకు శాపంగా మారిందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ లో జరిగిన తెలంగాణ జన సమితి పార్టీ కరీంనగర్ జిల్లా ప్లీనరీలో ఆయన మాట్లాడారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్టు నిలిపివేయాలని కోరారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆంధ్ర నాయకత్వం కృష్ణ,గోదావరి నదులపై అడ్డగోలుగా ప్రాజెక్టు నిర్మాణం చేసుకొని తెలంగాణకు రావలసిన నీళ్లు రాకుండా దోచుకెళ్లారని మళ్లీ ఇప్పుడు అదే తంతు మొదలు పెట్టారని దాని కొనసాగింపే గోదావరి నది నుండి 300 టీఎంసీల నీళ్లను కొలగొట్టడానికి బనకు చర్ల ప్రాజెక్టు అన్నారు. గోదావరి నది తెలంగాణ ప్రాంతంలో 79శాతం ప్రవహిస్తుండగా ఆంధ్రాలో 21 శాతం భూభాగంలో మాత్రమే ప్రవహిస్తుంది.ఈ లెక్కల ప్రకారము తెలంగాణకు 1179 టీఎంసీల నీళ్లు వాడుకునే అవకాశం ఉన్నప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర నాయకత్వం చేసిన ద్రోహం తెలంగాణ నాయకత్వం వైఫల్యం మూలంగా కేవలం 400 నుండి 500 టీఎంసీలు మాత్రమే వాడుకోవడం జరుగుతుంది అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటికి తెలంగాణ పట్ల చిన్నచూపు చూస్తూ సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందని విమర్శించారు.కృష్ణ గోదావరిలో తెలంగాణ వాట తేల్చకుండానే ఇక్కడున్న ప్రాజెక్టులను పూర్తి చేయకుండానే పెండింగ్ ప్రాజెక్టులు అనుమతి ఇవ్వకుండా గెజిట్ ని తీసుకొచ్చి మొత్తం జలాలపై తన యాజమాయిషిని ప్రదర్శిస్తుందని అన్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించకపోవడం నిలిపివేయకపోవడం ప్రభుత్వం యొక్క ధోరణి అర్థమవుతుందని అన్నారు.మరి తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకత్వం ఏం చేస్తుందని ఆయన నిలదీశారు. ఈ ప్లీనరీలో తెలంగాణ మహిళా జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికల్ల స్రవంతి, యువజన సమితి జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్,పల్లెర్ల శ్రీనివాస్,భాను కిరణ్,గోపగోని సాయిరాం బల్లవీరు,గోపగోని అరుణ్,రాజేష్,సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ త్వరగా పరిష్కరించాలి



**-సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

**-వివిధ ప్రాంతాల ప్రజల నుండి 48 అర్జీల స్వీకరణ..**

**-ఇందిరా మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు పెద్దపీట..**

**-వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జులై / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి లో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యమిస్తూ సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 48 అర్జీలను , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి లతో కలసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 34 , జిల్లా పంచాయతీ శాఖ 5 , జిల్లా వ్యవసాయ శాఖ 2 , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2 , హౌసింగ్ , డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ , మున్సిపాలిటీ , జిల్లా సంక్షేమ శాఖ , ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు , బడిబాట , వనమహోత్సవం , ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల పై జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లాలో మొదటి విడతలో గ్రామాల్లో మంజూరీ అయినా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇంకా పునాది తీసుకొనని వారిని త్వరగా తీసుకునేలా మండలం తహసీల్దార్లు , యం పి డి ఓలు , మండల ప్రత్యేక అధికారులు చొరవ చూపాలన్నారు. బేస్మెంట్ తీసుకున్న వారికి ప్రతి సోమవారం లక్ష రూపాయలు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల పై నమ్మకం పెరిగిందని చాలా మంది ప్రైవేట్ స్కూల్లో చదివిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ తీసుకుంటున్నారన్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు మొక్కల సిద్ధంగా ఉన్నాయన్నారు. మొక్కలు నాటిన తర్వాత , నాటిన మొక్కలు సంరక్షించే బాధ్యత కూడా మొక్కను నాటిన వారిపై ఉందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు.మహిళలకు సోలార్ ప్లాంట్ , పెట్రోల్ బంకులు , మహిళా శక్తి క్యాంటీన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారులందరూ ఈ కార్యక్రమల పై శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లాలో ఘనంగా నిర్వహించాలి



**-కోటి మంది మహిళలను కోటీశ్వరులలుగా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం..**

**-ఈ నెల 8న మండలాలలో మండల సమాఖ్య సమావేశాలు..9న గ్రామ సంఘాలతో సమావేశాలు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఈ నెల 10 నుండి 16వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలను జిల్లాలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం రోజు భువనగిరి జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యుల సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయోత్సవ సంబరాల సన్నద్ధత , కార్యాచరణ కోసం ఈ నెల 8న అన్ని మండలాలలో మండల సమాఖ్య సమావేశాలు , 9 వ తేదీన గ్రామ సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు విజయోత్సవ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొనేలా చూడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యత ఇస్తుందని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని , కోటి మంది మహిళలు కోటీశ్వరులలుగా చేయాలన్న సంకల్పంతో స్వయం సహాయక సంఘాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా లబ్ధి పొందిన మహిళలను ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని అన్ని సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశ మన్నారు. జిల్లాలో కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళల బలోపేతానికి నూతన మహిళ సమాఖ్య భవనం కూడా నిర్మిస్తునామన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఈ సంబురాలను గ్రామలలో మహిళలకు వివరంగా వివరించాలన్నారు. గత సంవత్సరం మన మహిళా సంఘాల రుణాలు తీసుకోవడం మన జిల్లా టాప్ లో ఉందన్నారు. మీ గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చి కట్టుకోలేని పరిస్థితి ఉన్న పేదలకి మహిళా సంఘాల తరుపున రుణాలు ఇప్పించి ఇళ్లు కట్టుకునే చిరకాల కోరికను నెరవేర్చాలన్నారు. త్వరలో మహిళా శక్తి కింద పెట్రోల్ బంకులు ఇస్తామన్నారు. బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను వృధా చేయకుండా వినూత్నంగా ఆలోచించి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొని మంచి లాభాలు పొందాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవంలో బాగంగా మండలం జిల్లా సమాఖ్య కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు మొక్క నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో బాగంగా ప్రణాళిక ప్రకారం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా వృక్షసంపద పెరుగుతుందని , మానవ మనుగడకు మొక్కలు ప్రాణాధారం అని జిల్లా కలెక్టర్ సందేశాన్నిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , జిల్లా విజిలెన్స్ అధికారి ఉపేందర్ రెడ్డి , అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సురేష్ , యం.పి.డి.ఓ , యం.పి.ఓ ,ఏ.పి.ఓ , జిల్లా సమాఖ్య కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు



**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...**

**-రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**వాజేడు జులై 7 మనవార్త**

నకిలీ విత్తనాలతో రైతులు మోసపో వద్దని, విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో 1521 ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంట నష్టపోయిన 671 రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఐటీడిఏ పి.ఓ.చిత్ర మిశ్రా లతో కలిసి 3 కోట్ల 80 లక్షల 97 వేల 264 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులందరికీ ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని, రాష్ట్రంలోని రైతులకు లక్ష అయిదు కోట్ల రూపాయలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని అన్నారు. రైతులు విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రంలో విత్తన చట్టాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. ఆదివాసీల జీవన విధానంలో మార్పు రావడానికి మంత్రి సీతక్క ప్రజా జీవితాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని, ప్రైవేటు కంపెనీల యజమానుల మెడలు వంచి రైతులకు నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల కృషి ఎన్నటికీ మరువలేమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలను అమలు చేస్తున్నదని, గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యటక ప్రాంతాలు ఉన్నాయని, రానున్న రోజులలో కర్రెగుట్టలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. గతం లోని పాలకులు రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారని ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**చిన్న శంకరంపేటజూలై 7(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఆవిర్భావ దినోత్సవ వేడుకలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు, ఏబిసిడి వర్గీకరణ ఉద్యమ పోరాటంలో అసవులు బాసిన ఉద్యమకారుల ఆత్మ శాంతించాలని మౌనం పాటించారు, అదేవిధంగా మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బడుగు బలహీన వర్గాల ఆశయ సాధన కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేయడం జరిగిందని, ఆయన ఉద్యమ పోరాటంతోనే ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని వారు తెలిపారు, ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం మరియు వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవం కూడా ఈ రోజే కలిసి రావడం చాలా సంతోషకరమని, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన పిలుపున%శీ%దుకొని ఆయన ఆశయ సాధన కోసం ఆయన అడుగుజాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ విజయకుమార్, మండల అధ్యక్షులు శంకర్, మురళి, మల్లేశం, స్వామి, ఎం ఈ ఎఫ్ నాయకులు సత్యనారాయణ, పోచయ్య, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తూ, సేవిస్తున్న యువకుల అరెస్టు



**తూప్రాన్ జూలై 6(మన వార్తా ప్రతినిధి, వి. ఆంజనేయులు గౌడ్)**
తూప్రాన్ మున్సిపాలిటీలోని పోతురాజు పల్లి గ్రామ శివారులోని హనుమాన్ వెంచర్ లో కొంతమంది యువకులకు గంజాయి అమ్ముతున్నారనే నమ్మదగిన సమాచారంతో ఎస్ఐ శివానందం తన సిబ్బందితో దాడి చేశారు. గంజాయి విక్రయించిన వ్యక్తులతో పాటు గంజాయి సేవిస్తున్న యువకులను పట్టుకొని స్టేషన్ కు తరలించారు. తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అందించిన వివరాల ప్రకారం తూప్రాన్ పట్టణానికి చెందిన ప్రశాంత్, కనకరాజు, బీహార్ రాష్ట్రానికి చెందిన సంతోష్ పా ష్వాన్, సంతు కుమార్, హరి రామ్ హీరాలతోపాటు మరో ఇద్దరి మైనర్ బాలలపై కేసు నమోదు అయినట్లు డిఎస్పి వెల్లడించారు. కిష్టాపూర్ కు చెందిన నవీన్ మరియు లక్ష్మణులు పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరి వద్దనుండి 260 గ్రాముల గంజాయి, ఐదు సెల్ ఫోన్లు, రెండు టూ వీలర్ వాహనాలు, మరియు మూడువేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి మెదక్ కోర్టుకు తరలించినట్లు డి.ఎస్.పి నరేందర్ గౌడ్ తెలిపారు. ఇట్టి కేసులో అత్యంత ప్రతిభ కనబరిచిన ఎస్ఐ శివానందం, సీఐ రంగాకృష్ణ లతోపాటు సిబ్బందిని డిఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు. కాగా ప్రతినిత్యం పిల్లలు ఏం చేస్తున్నారు అనే దానిపై తల్లిదండ్రులు తప్పనిసరిగా నిఘ ఉంచాలన్నారు. తప్పుడు మార్గంలో నడిచే పిల్లలను తల్లిదండ్రులు గుర్తించి వారికి మానసిక వైద్య నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించాలని డిఎస్పి సూచించారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి




**-చిన్న శంకరంపేట తహశీల్దార్ మాలతి**
**చిన్న శంకరంపేట.. జూలై 7(మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మాలతి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు, 11 శాఖల అధికారులు హాజరు కావలసి ఉండగా, ఏడు శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు ఈ సందర్భంగా తహశీల్దార్ మాలతి మాట్లాడుతూ ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలకు ఏ సమస్యలు ఉన్న ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఆమె తెలిపారు ప్రజావాణి కార్యక్రమంలో మండలంలో అన్ని శాఖల అధికారులు హాజరు కావడం జరుగుతుందని హాజరుకాని అధికారుల వివరాలను జిల్లా అధికారులకు నివేదిక పంపించడం జరుగుతుందని తప్పకుండా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని తెలిపారు, ప్రజలు మెదక్ జిల్లా కేంద్రానికి వెళ్లి ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని సమస్యలు ఏవి ఉన్న ఇక్కడే దరఖాస్తులు చేసుకోవాలని ఆమె మండల ప్రజలకు తెలిపారు,

## అనంతారంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఇల్లంతకుంట జులై 7 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహం వద్ద గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం చేసి జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి టపాసులు కాల్చి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో తలపెట్టిన ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అణగారిన కులాల ప్రజలకు ఆత్మ గౌరవ ప్రతికగా నిజమైన పండుగ రోజు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బడుగు లింగం,మాజీ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ ఎలుకశివయ్య,మండల నాయకులు మచ్చ దాసు,యూత్ అధ్యక్షులు బోయిని మహేష్,గ్రామ సీనియర్ నాయకులు ఎలుక రాజయ్య,మచ్చ మల్లేశం,బడుగు మల్లయ్య,ఎలుక బాలమల్లు,బట్టి క్రాంతి,మచ్చ రామయ్య,ఎలుక దాసు,దోమకొండ రాకేష్,బోయిని నరసయ్య,మచ్చ రాజు,మచ్చ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావం దినోత్సవం




**జమ్మికుంట, జులై 07( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం కోరపల్లి వెంకటేశ్వర్లపల్లి గ్రామాలలో సోమవారం రోజున కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య ఆధ్వర్యంలో కోరపెల్లి వెంకటేశ్వర్ల పల్లి గ్రామాల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31 ఆవిర్భావం దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, వేల గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ రామంచ భరత్ హాజరయ్యారు అనంతరం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు కొబ్బరికాయలు కొట్టి జెండాలను ఆవిష్కరించారు అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య మాట్లాడుతూ మాదిగ జాతికి జరుగుతున్న విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ల అన్యాయాలపై మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ 31 సంవత్సరాల క్రితం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి ప్రకాశం జిల్లా ఈదుమూడి నుండి ప్రారంభమైన ఉద్యమం ఈరోజు దేశవ్యాప్తంగా విస్తరించిందని కృష్ణ మాదిగ మాదిగ జాతికే కాకుండా అట్టడుగు వర్గాల ప్రజలే కాకుండా అగ్రవర్ణ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తను ముందుండి పోరాడి వారి హక్కులను సాధిస్తారని గత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో చిన్న పిల్లలకు గుండె జబ్బులతో బాధపడుతున్న వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం తీసుకురావడం తోపాటు వితంతువులకు వికలాంగులకు పెన్షన్స్ పెంచే విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పెన్షన్లు సాధించడంలో కీలక పాత్ర పోషించారు గతంలో కేంద్రం లో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లను తగ్గిస్తానని ప్రకటన చేసిన వెంటనే భారతదేశ వ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలలో పర్యటించి అన్ని రాష్ట్రాలలో ఉన్న దళితులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రతిపక్ష పార్టీలను సహకారం తీసుకొని ఎన్డీఏ ప్రభుత్వాన్ని మెడల్ వంచి రిజర్వేషన్లను తొలగిస్తానన్నా ప్రకటనను వెనక్కు తీసుకునే విధంగా ప్రత్యేక పోరాటం చేశారు ఎస్సీ వర్గీకరణ విషయంలో అనేక అవమానాలు ఎదుర్కొన్న వెనకాడకుండా సుదీర్ఘంగా 30 సంవత్సరాలు పోరాటం చేసి సుప్రీంకోర్టు నుండి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలను ఒప్పించి షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ సాధించిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కింది కేంద్ర ప్రభుత్వం పై సంవత్సరాలు ఆయన చేసిన పోరాటాన్ని గుర్తించి పద్మశ్రీ అవార్డును ప్రధానం చేయడం యావత్తు భారతదేశ ప్రజలకే గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కోరపల్లి గిరవేన ఓదెలు వెంకటేశ్వర్ల పల్లి ఉపసర్పంచ్ పోల్సాని శ్రీనివాసరావు వార్డ్ మెంబర్ బండారి రాజకుమార్ బుడగ జంగం జిల్లా నాయకులు రేపెల్లి వెంకటేష్, నేతకాని సంఘం నాయకులు కొండు బిక్షపతి, హమాలి సంఘం నాయకులు బండారి శ్రీధర్ , బిజెపి నాయకులు రెంటాల మహేందర్, నాయి బ్రాహ్మణ సంఘం కొత్తగట్టు సంపత్ , మైనాటి నాయకుడు ఎండి రహీం, యాదవ సంఘం అధ్యక్షులు గిరవైన సతీష్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని అంకుస్ మాట్ల సంజీవ్ కుమార్, నాగిళ్ల ఓంకార్, గాజుల అర్జున్ పుల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంటరాని జాతికి ఆత్మగౌరవం తెచ్చిన మాదిగ జాతి పితామహుడు



ఈరోజు చింతపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరేసిన అనంతరం గ్రామ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ అధ్యక్షతన ఇట్టి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదవాడికి కడుపునిండా భోజనం అందాలంటే రేషన్ కార్డు ద్వారా ఒక్కొక్కరికి 15 కిలోల నాణ్యమైన బియ్యం అందజేయాలని కొట్లాడిన నేత మందకృష్ణ మాదిగని కొని ఆడినారు.ఎమ్మార్పీఎస్.సోమవారం రోజున ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 వసంతంలోకి చేరుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి చింతలపల్లి గోపాల్ పూర్ వల్లభపూర్ తదితర గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ జరగగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మండల కోఆర్డినేటర్ అంబాల రవీందర్ మాదిగ హాజరై జెండా ఆవిష్కరణలు చేశారు ఈ సందర్భంగా అంబాల రవీందర్ మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఏబిసిడి వర్గీకరణ పోరాట ఫలితంగా వర్గీకరణ సాధించుకున్న సంవత్సరముగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేసుకోవడమేందని అన్నారు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ పోరాటంతో పాటు రాష్ట్రంలో అనేక సామాజిక ఉద్యమాలకు శ్రీకారం చుట్టి పోరాటా అనంతరం ఫలితాలు కూడా సబండ వర్గాలకు అందించిన జెండా ఎమ్మార్పీఎస్ జెండా అని తెలిపారు ప్రతి నిరుపేద కుటుంబం కార్పోరేట్ స్థాయిలో వైద్యం చేసుకుంటున్నారు అంటే ఎమ్మార్పీఎస్ నడిపిన గుండె జబ్బుల పోరాట ఫలితంగా అవతరించిదే ఆరోగ్యశ్రీ పథకమని పేర్కొన్నారు రాష్ట్రంలో వికలాంగులను చిన్న చూపు చూస్తున్న సమాజంలో వారికి ఆత్మగౌరవంగా వారి కుటుంబాలకు వికలాంగులు భారం కాకుండా వారితోపాటు వితంతువులు వృద్ధులకు పెన్షన్ ఉద్యమం నడిపి నేడు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ పెంపుకు కారణం ఎమ్మార్పీఎస్ జెండా అని అన్నారు రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ఏడ అన్యాయం జరిగిన వారి తరపున కలబడి నిలబడి పోరుచేసి న్యాయం జరిగే దాకా అండగా ఉంది ఎమ్మార్పీఎస్ జెండాని తెలిపారు అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60 జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అంబాలరవీందర్ మాదిగ తో పాటుగా మండల కో ఇన్చార్జి (మండల ప్రధాన కార్యదర్శి) అడ్డూరి అనిల్ మాదిగ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ మండల ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు గొల్లమందల చరణ్ మాదిగ అడ్డూరి నవీన్ మాదిగ మాజీ సర్పంచ్ అడ్డూరి కొమురయ్య, హింగే రాజేశ్వరరావు మాజీ ఎంపీటీసీ బొంకూరి కొమురయ్య బుస్సరి శివాజీ మాజీ వార్డ్ మెంబర్ హింగె రాజేశ్వరరావు చిలుముల రమేష్ కరుణాకర్ మొండయ్య కొమురయ్య బాబు మజ్ను సుధాకర్ ఆనంద్ ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్ రామంచ స్వామి రవి అశోక్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శనిగరపు వంశీ మాదిగ ప్రధాన కార్యదర్శి బొంకూరి అశోక్ మాదిగ కార్యదర్శి బొంకురి ప్రభాకర్ మాదిగ ప్రచార కార్యదర్శి బొంకూరి ప్రశాంత్ మాదిగ కోశాధికారి చుంచు ప్రవీణ్ మాదిగ సంయుక్త కార్యదర్శి మైస ప్రశాంత్ చింతలపల్లి కుల పెద్దలు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనారు.

## చిన్న శంకరంపేట మండలంలో కాంగ్రెస్ కు భారీ షాక్




**చిన్న శంకరంపేట జులై 7 (మన వార్త ప్రతిని నరేందర్)**
చిన్న శంకరంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, కొరివిపల్లి మాజీ సర్పంచ్ రంగారావు,లతో పాటు మరికొంతమంది కాంగ్రెస్ పార్టీని వీడి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావుల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి భారీ కాన్వాయ్ తో తరలి వెళ్లారు, ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు, చిన్న శంకరంపేట మాజీ సర్పంచ్ %ఎతీం% జిల్లా నాయకులు కుమార్ గౌడ్ మాట్లాడుతూ గత ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరి మళ్లీ ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ పార్టీలోకి తన సొంత గుడిలోకి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ తో పాటు సుమారు 300 మంది పార్టీలో చేరుతున్నారని, ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీకి మండలంలో పూర్వ వైభవం తీసుకువస్తామని వారన్నారు, రాబోయే స్థానిక ఎన్నికలలో అందరం కలిసికట్టుగా పనిచేసే బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకొని పార్టీ సత్తా చాటుతామని వారు అన్నారు, జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కలిసికట్టుగా పనిచేస్తూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి పాటుపడతామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో చందంపేట సొసైటీ చైర్మన్ సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ యాదగిరి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు, కుమార్ గౌడ్, సుధాకర్ నాయక్, పడాల శ్రీనివాస్, నరసింహారెడ్డి, అవుసుల రవీందర్, రవీందర్ రెడ్డి, నరేష్, ఏమచంద్రం, గోపాల్ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఇల్లంతకుంట జూలై 07 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో 31 వ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం చేసి సోమవారం రోజున జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి టపాసులు కాల్చి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంద రాజు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ సాధించుకొనుటకై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని మాదిగలంతా ఏకమై కలిసికట్టుగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పట్నం మహేందర్,సావనపెల్లి నాంపల్లి,సురేష్,బొడ్డు వెంకటేశం,నర్సింలు,సీనియర్ నాయకులు. గన్నేరం మల్లయ్య,మాదిగ,మంద రాములు మాదిగ,తడికపెల్లి భూమయ్య మాదిగ,జుట్టు వినోద్,పసుల వెంకన్న మాదిగ,దేవదాస్,గన్నేరం నర్సయ్య,లక్కపక శంకర్,అన్మంతు,విజయ్,మండల గ్రామ శాఖ అధ్యక్షులు కమిటీ సభ్యులు,కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉండి ఆర్థిక సాయం చేస్తున్న చింతపల్లి వెంకటయ్య గౌడ్



**జులై 7 మన వార్త ప్రతినిధి.**
మాడుగుల మండలం కలకొండ గ్రామం లో తెల్లవారు జామున పులి ఎల్లయ్య గారు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న చింతపల్లి వెంకటయ్య గౌడ్ గారు మృతుడి కి నివాళులు అర్పించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎల్లయ్య చాలా మంచి వ్యక్తి అని గుర్తు చేసుకొనిమృతుని కుటుంబానికి అంత్యక్రియలకు తన వ్యక్తిగత 5000 రూపాయలు కుటుంబానికి అందజేశి సానుభూతి తెలిపారు. ఎల్లయ్య కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలోహనుమంత్ రెడ్డి. పులి రాములు. నాయిని యాదయ్య. మాజీ ఎంపిటిసి పులి శ్రీశైలం. లక్ష్మణ్ నాయక్. రంజీ నాయక్. బూరెలా సుమన్. పులి సైదులు. నాయిని సత్యనారాయణ. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీరన్నగుట్టలో పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులకు సహకారం



**– కొప్పుల నర్సింహ్మా రెడ్డి..**
**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 7, మనవార్త.**
మన్సూరాబాద్ డివిజన్ (వీరన్నగుట్ట)శ్రీ శిరిడి సాయి నగర్ కాలనీ లో ఉన్న శ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు ముందుగా వస్తున్న బోనాల పండుగ దృశ్య కాలనీ వాసులకు, వివిధ కాలనీ నుండి అధిక సంఖ్యలో వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గుడి ఆవరణ విస్తరణ అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డిని తమవంతు సహాయ సహకారాలు అందించాలని తమ విజ్ఞప్తి మేరకు ఆలయాన్ని ఆలయ ప్రాంతాన్ని పర్యవేక్షించాలని కోరడంతో, వెంటనే కార్పొరేటర్ అక్కడికి వెళ్లి ఆలయ ప్రాంతాన్ని పర్యవేక్షించి, చేస్తున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకొని తన వంతు సహాయంగా ఆలయ అభివృద్ధి నిర్మాణానికి ఉపయోగించే సీకులను ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆలయ కమిటీ నిర్వాహకులు,కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు కార్పొరేటర్ తో టెంకాయ కొట్టించి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు నరసింహ యాదవ్,పాలెం శ్రీను,వనం నరేష్,నాగార్జునపు సంతోష్ కుమార్,రమేష్ చారి, ఎల్లస్వామి,సర్వేశ్, బాలాజీ నాయుడు, రామకృష్ణ,అంబటి వెంకటేష్, జయతేజ,రాజు, సత్తయ్య, హరి,నందు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ సివిల్ జడ్జ్ గా ఎంపికైన సంకెపల్లి జాహ్నవికి సన్మానం



**వేములవాడ జులై 07 ( మన వార్త ప్రతినిధి)**
వేములవాడ పట్టణం నుండి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సంకేపల్లి జాహ్నవికి వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. దీనికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ అనిల్ జాదవ్ మాట్లాడుతూ వేములవాడ బార్ అసోసియేషన్ నుండి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వేములవాడ బార్ అసోసియేషన్ నుండి ఎన్నికైనందుకు మీఅందరి ముఖాల్లో ఆనందం కనిపిస్తుందని అన్నారు. ఇలాగే ఆసక్తి ఉన్న జూనియర్, సీనియర్ న్యాయవాదులకు మీ బార్ అసోసియేషన్ నుండి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. న్యాయవాదులకు ఎలాంటి సందేహాలు సలహాలు కావాలన్నా భయపడ కుండా సంప్రదిస్తే తగిన సలహాలు సూచనలు ఇస్తానన్నారు. జాహ్నవి జవహర్ లాల్ నెహ్రూ విద్యాసంస్థలలో శిశు నుండి డిగ్రీ వరకు ఎంతో కష్టపడి చదివి లా పూర్తి చేసి జూనియర్ సివిల్ జడ్జిగా సెలక్ట్ అయిన జాహ్నవిని ఆదర్శంగా తీసుకొని బాగా ప్రిపేర్ అయి జడ్జిలుగా, పీపీలుగా ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు జనార్ధన్, కార్యదర్శి, గడ్డం సత్యనారాయణ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంయువ నాయకుడు తడిసిన ప్రదీప్ రెడ్డి



**జులై 7 మన వార్తా ప్రతినిధి.కల్వకుర్తి**
ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందించిన యువ నాయకుడు తడసిన ప్రదీప్ రెడ్డిరంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన తడిసిన లక్ష్మారెడ్డి కి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.,25000/– రూపాయల చెక్కు. సప్పిడి ఈశ్వర్ 6500 /–రూపాయల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందించడం జరిగినది.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ బీ శ్రీనివాస్ రెడ్డి, పి శ్రీరామ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలే మహేష్, జాజాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాలలను మూసివేయాలి



**–భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేత....**
**వేములవాడ జూలై 07 ( మన వార్త ప్రతినిధి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో అనుమతులు లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను అలాగే ఇల్లంతకుంటలో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలను ఈ రెండిటిని మూసివేయాలని జిల్లా కలెక్టర్ కి భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పుట్టగొడుగుల కార్పొరేటు విద్యాసంస్థలు పుట్టుకొస్తున్నాయని ఎలాంటి అనుమతి లేకుండా శ్రీ చైతన్య పాఠశాల ఏర్పాటు చేసి వేల రూపాయలకు పుస్తకాలను అమ్ముకుంటూ. అధిక ఫీజులు వసూలు చేస్తు పిల్లల తల్లిదండ్రులను మోసం చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు గత నెల రోజులుగా స్థానిక డిఇఓ, ఎంఈఓ కి వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోవడంలేదని అందుకే సోమవారం అధికారుల నిర్లక్ష్యం మరియు అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాల పై స్థానిక కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగిందని చెప్పారు.. శ్రీ చైతన్య పాఠశాల లో విద్యా అర్హత లేనటువంటి టీచర్లను పెడుతూ ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సులు అంటూ తల్లిదండ్రులను మోసం చేస్తూ వేళల్లో ముందస్తు ఫీజులు వసూలు చేసుకుని తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. కావున ఇష్టరాజ్యాంగ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థ వ్యవహరిస్తున్న పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు వెంటనే కలెక్టర్ స్పందించి అనుమతులు లేకుండా నడుస్తున్న వేములవాడ పట్టణ శ్రీ చైతన్య పాఠశాల మరియు ఇల్లంతకుంటల మండలంలోని శ్రీ చైతన్య పాఠశాలను మూసివేసి వెయ్యాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆయా పాఠశాలల ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, భీమ్ ఆర్మీ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, నాయకులు సుదీర్, సంతోష్, వినయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 282 జీవోను రద్దు చేయాలని సీ ఐ టి యు నిరసన




**జమ్మికుంట, జులై 07( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 282 జీవోను, వెంటనే రద్దు చేయాలని సిఐటియు జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తాలో జీవో ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ పేరుతో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొస్తున్న సందర్భంలో మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం, తెలంగాణ దుకాణాల మరియు స్థాపన లా చట్టం 1988, సెక్షన్ 16 ,17 లను 8 గంటల పని విధానాన్ని సవరిస్తూ 10 గంటలకు పెంచుతూ జీవో జారీచేయడాన్ని రాష్ట్ర కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని లేనట్లయితే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని, ఇంతో ,అంతో కార్మికులకు లాభం చేసే చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అనేక మార్లు కోట్లు తీర్పించినప్పటికీ కనీస వేతనాలు అమలు చేయకుండా పర్మినెంట్ పనిలో పర్మనెంట్ కార్మికుని నియమించకుండా పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సదుపాయాలు కార్మిక వర్గానికి అందించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతూ, కొత్తగా కార్మికులను కట్టు బానిసలు చేసేందుకు వ్యాపారవేత్తలకు పెట్టుబడుదారులకు వత్తాసు పలుకుతూ, ఉన్న చట్టాలను ఉంచకుండా సవరణల పేరుతోటి పెట్టుబడుదారులకు అనుకూలంగా సవరించడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి కనీస పెన్షన్ ప్రతి కార్మికుడికి 60 సంవత్సరాలు నిండిన తర్వాత తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని,అలాగే అన్ని రంగాల కార్మికులకు పిఎఫ్ ఎస్ఐ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని రానున్న కాలంలో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలన్నీ కలుపుకొని ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కన్నం సదానందం, పుల్లూరి రాములు, గడ్డం శోభన్, బండ సురేష్, ఎర్రం రాజు నవీన్, నాగరాజు ,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన బెంద్రం



**ఇల్లంతకుంట జూలై 07 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని దాచారం,గొల్లపల్లి,గూడెపుపల్లి, గ్రామాలలో ఆకస్మికంగా మరణించిన కుటుంబాలను సోమవారం రోజున పరామర్శించిన బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి. దాచారం గ్రామంలో బర్ల లక్ష్మి నరసవ్వ ఆకస్మితకంగా మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,గూడెపుపల్లి గ్రామంలో జింక నారాయణ గుండె నొప్పితో హఠన్మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి,గొల్లపల్లి గ్రామంలో పున్ని కనకయ్య మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ఆ కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం బస్తాలు బి.టి.ఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయాలు అందజేసిన బెంద్రం తిరుపతిరెడ్డి. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ పేదలకు ఏ కష్టం వచ్చినా ఆపద వచ్చిన మీకు అండగా ఉంటూ సహాయం చేస్తూనే ఉంటామన్నారు. ఈ సహాయ సేవా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గట్ల మల్లారెడ్డి,బొల్లారం ప్రసన్న,ఏనుగంటి మల్లేష్,నారెడ్డి ప్రసాద్ రెడ్డి,నారెడ్డి నరసింహారెడ్డి,నారెడ్డి రాజిరెడ్డి,బొమ్మిటి శ్రీనివాస్ రెడ్డి, కేశవేణి భూమేష్, బూత్కూరి వినోద్,ఎరుకలి రాకేష్,బర్ల శ్రీనివాస్,పున్ని లింగం,ఎల్లింకి శ్రీనివాస్,శ్రీరాముల రవికుమార్,బర్ల దుర్గయ్య,రగుడ ప్రణయ్,బార్ల భాను,తదితరులు పాల్గొన్నారు.